రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 55. మధురముగా పాడనా

ప॥ మధురముగా పాడనా

మనసులో ఏనాడో

అల్లుకున్న ఒక పాట - ॥ ॥మధురముగా॥

చ॥1 రాసకేళిలో అలిసిన

రాధను ఒడిలో జేర్చి

నల్లనయ్య అల్లరి నెరిగిన

పిల్లనగ్రోవికి బదులుగ ॥మధురముగా॥

చ॥2 రాలు కరిగి రాగాలు ఝుమ్మన

కొమ్మ కొమ్మ విరబూసి రమ్మన

నవ వసంతమే తరలి రాగ

ఈ ధరణి తరుణియై నర్తింపగా ॥మధురముగా॥